## Public Notice

**Subject: Directions in pursuance to the Hon'ble Supreme Court's judgment regarding people with criminal antecedents contesting elections.**

Hon'ble Supreme Court in Writ Petition (Civil No. 536 of 2011), has given following directions on 25.09.2018:

(i) Each contesting candidate shall fill up the form as provided by the Election Commission and the form must contain all the particulars as required therein.

(ii) It shall state, in bold letters, with regard to the criminal cases pending against the candidate.

(iii) If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.

(iv) The concerned political party shall be obligated to put up on its website the aforesaid information pertaining to candidates having criminal antecedents.

(v) The candidate as well as the concerned political party shall issue a declaration in the widely circulated newspapers in the locality about the antecedents of the candidate and also give wide publicity in the electronic media. When we say wide publicity, we mean that the same shall be done at least thrice after filing of the nomination papers.

Accordingly, the Commission on 10.10.2018 has directed that the candidates at elections to the Houses of Parliament/ State Legislatures, who have criminal cases against them, and the political parties that set up such candidates, shall publish the declaration in the following manner:

(A) Such candidates shall publish the declaration in Format C-I giving information about all criminal cases against them.

(B) Political parties, who set up such candidates, shall publish the declaration in Format C-2 giving information about criminal cases against their candidates.

(C) The declaration shall be published at least on three different dates from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll.

(D) The declaration shall be published in widely circulated newspapers and in the TV in constituency area concerned.

(E) Such political parties shall also put up the declaration in Format C-2on its website.

(Details of Format C-I and C-2 and related instructions are available at https://www.eci.nic.in/, http://www.ceotelangana.nic.in/ and can also be obtained from concerned Returning Officer.)

**CHIEF ELECTORAL OFFICER, TELANGANA**

# పబ్లిక్ నోటీసు

**విషయం : నేర చరిత్ర ఉన్న అభ్యర్థులు ఎన్నికలలో పోటీచేయడానికి సంబంధించి ఆదరణీయ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఇస్తున్న ఆదేశాలు**

25.9.2018న ఆదరణీయ సుప్రీంకోర్టు, రిట్ పిటీషన్ (Civil No. 536 of 2011) పై కింది ఆదేశాలు ఇచ్చింది.

(i). ఎన్నికల కమీషన్ అందచేసే ఫారమ్‌ను పోటీ చేసే ప్రతి అభ్యర్థి విధిగా భర్తీ చేయాలి. ఆ ఫారమ్‌లో అడిగిన వివరాలన్నింటినీ పొందుపరచాలి.

(ii). అభ్యర్థిపై ఉన్న క్రిమినల్ కేసులకు సంబంధించిన సమాచారాన్ని బోల్డ్ (Bold) అక్షరాలలో తెలియచేయాలి.

(iii). ఒకవేళ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థి నిర్దిష్టంగా ఒక రాజకీయ పార్టీ టికెట్ పై పోటీ చేసే పక్షంలో, తనపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలును సదరు పార్టీకి తెలియ చేయాలి.

(iv). సదరు రాజకీయ పార్టీ, పైన తెలిపినట్లుగా అభ్యర్థుల నేర చరిత్ర సమాచారాన్ని తమ వెబ్‌సైట్‌లో ప్రదర్శించాల్సి ఉంటుంది.

(v). అభ్యర్థి పూర్వాపరాలను సదరు ప్రాంతంలో విస్తృత ప్రజాదరణ పొందిన వార్తా పత్రికలలో ఒక డిక్లరేషన్ రూపంలో అభ్యర్థితోపాటూ సంబంధిత రాజకీయ పార్టీ కూడా ప్రకటించాలి. అలాగే ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా దానికి విస్తృత ప్రచారం కల్పించాలి. 'విస్తృత ప్రచారం' అంటే – నామినేషన్లు దాఖలు చేసిన తరువాత కనీసం మూడు సార్లు అలా ప్రకటించాలనేది మా ఉద్దేశం.

దీనికి అనుగుణంగా– పార్లమెంటు ఉభయ సభలకు, రాష్ట్ర శాసనసభలకు జరిగే ఎన్నికల్లో క్రిమినల్ కేసులున్న అభ్యర్థులు, అటువంటి అభ్యర్థులను నిలబెడుతున్న రాజకీయపార్టీలు ఈ కింద తెలిపిన విధంగా డిక్లరేషన్ ప్రచురించాలని కమీషన్ 10.10.2018న కింద తెలిపిన విధంగా ఆదేశించింది.

(A) అటువంటి అభ్యర్థులు వారిపై ఉన్న క్రిమినల్ కేసుల సమాచారాన్ని తెలుపుతూ ఫార్మాట్ –సి–1లో డిక్లరేషన్ ప్రచురించాలి.

(B) అటువంటి అభ్యర్థులను పోటీకి నిలిపే రాజకీయ పార్టీలు వారి అభ్యర్థులపై ఉన్న క్రిమినల్ కేసుల సమాచారాన్ని ఫార్మాట్ –సి–2లో ఇస్తూ డిక్లరేషన్ ప్రచురించాలి.

(C) అభ్యర్థిత్వ ఉపసంహరణకు తుది గడువు నుండి ఎన్నికల తేదీకి రెండు రోజుల ముందు వరకు కనీసం మూడు వేర్వేరు తేదీల్లో ఆ డిక్లరేషన్‌ను ప్రచురించాలి.

(D) సంబంధిత నియోజకవర్గంలో విస్తృత ప్రజాదరణ పొందిన వార్తాపత్రికలో, టివిలో ఆ డిక్లరేషన్‌ను ప్రచురించాలి.

(E) సదరు రాజకీయ పార్టీలు ఫార్మాట్ –సి–2లోని ఆ డిక్లరేషన్‌ను వాటి వెబ్‌సైట్‌లో కూడా ప్రదర్శించాలి.

(ఫార్మాట్ సి–1, సి–2 వివరాలు, దాని తాలూకు నిబంధనలు http://www.eci.nic.in/ లో, http://www.ceotelangana.nic.in/ లో లభిస్తాయి. సంబంధిత రిటర్నింగ్ అధికారి నుండి కూడా వాటిని పొందవచ్చు)

**– ఎన్నికల ప్రధాన అధికారి,**

తెలంగాణ

........................